నులిపురుగులను నులిమేద్దాం..

ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్, జూన్ 20: నులి పురుగులను నిలిమేద్దామంటూ ఎమ్మెల్యే మట్టా రాగమయి పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలుర ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలను బుధవారం వేశారు. అవినాష్, యాకుబ్, నరసింహారావు, రియాజ్, రామ్మోహన్, రవీంద్రారెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా నులిపురుగుల నివారణ కార్యక్రమం

ఖమ్మం సిటీ, జూన్ 20: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతోంది. దీనిలో భాగంగా గురువారం ఖమ్మం ఎన్ఎస్‌పీ క్యాంపు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు డీఎంహెచ్‌వో మాలతి, డీఈవో సోమశేఖరశర్మ వెళ్లి అక్కడి విద్యార్థులకు ఆల్బెండజోన్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకటి నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ ఈ మాత్రలు మింగించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాత్రలు మింగని వారి కోసం ఈ నెల 27న మరోసారి క్యాంపు నిర్వహిస్తామన్నారు. డీఐవో డాక్టర్ ప్రమీల, ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎం శంకర్రావు, వైద్యారోగ్యశాఖ, విద్యాశాఖ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్‌లో..

ఖమ్మం రూరల్, జూన్ 20 : నులిపురుగుల నివారణతో పిల్లలకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని ఎంపీపీ బెల్లం ఉమా తెలిపారు. గురువారం మండలంలో నులిపురుగుల దినోత్సవం (నేషనల్ డీ వార్మింగ్ డే) పురస్కరించుకొని పిల్లలకు అల్బెండెజాల్ ట్యాబ్లెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఒక సంవత్సరం నుంచి 19 ఏళ్ల బాలబాలికలకు మాత్రలను అందజేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ బీ శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో...

సత్తుపల్లి, జూన్ 20: పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కల్లూరు మండల వైద్యాధికారి నవ్యకాంత్ అన్నారు. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. దామోదరప్రసాద్, నివేదిత, వైద్యసిబ్బంది, ఆశాలు ఉన్నారు.

విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులకు మాత్రలు మింగిస్తున్న డీఎంహెచ్‌వో, డీఈవో

పెనుబల్లిలో...

పెనుబల్లి, జూన్ 20: పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీఎస్.మధులత అన్నారు. మండల పరిధిలోని చింతగూడెం అంగడీవాడీ కేంద్రాల్లో వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు చిన్నారులకు ఆల్‌బెండాజోల్ మాత్రలు వేయించారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు తదితరులు ఉన్నారు.

వైరాలో...

వైరాటౌన్, జూన్ 20: వైరా మున్సిపాలిటీ పరిధిలోని టీజీఆర్ఎస్ వైరా నందు చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలను మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వేశారు. సీహెచ్.వేణు, ఎం.శారద, లాల్‌మహ్మద్, సూర్యదేవర శ్రీధర్, ప్రిన్సిపాల్ రమాదేవి, ధనమ్మ, ధనలక్ష్మి, యాదయ్య, అనంతరాములు పాల్గొన్నారు.

వైరా రూరల్‌లో...

వైరారూరల్, జూన్ 20: మండలంలోని గరికపాడు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలు వేశారు. ప్రిన్సిపాల్, టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చింతకానిలో...

చింతకాని, జూన్ 20 : మండలంలోని వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో 26 గ్రామాల్లో ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ పక్రియ ప్రశాంతంగా జరిగిందని మండల వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ గురువారం తెలిపారు. నులిపురుగుల మాత్రల కోసం చిన్నారులు, తల్లిదండ్రులు వైద్యశాలలకు ఎవరూ రావోద్దని, ఇంటి వద్దకే సిబ్బంది వస్తారని పేర్కొన్నారు

ముదిగొండలో...

ముదిగొండ, జూన్ 20 : మండల కేంద్రంతో పాటూ వల్లభి పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అరుణాదేవి, ధర్మేంద్ర, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీలో...

తిరుమలయపాలెం, జూన్ 20 : మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గురువారం ఎంపీపీ మంగీలాల్, ఎంపీడీవోలు బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు రామారావు, శ్రీనివాసరావు, సూరజ్, సిబ్బంది నరేశ్, రామయ్య, నాగలక్ష్మి, ప్రిన్సిపల్ ఆషాలు, మణి, అరుణ, సుగుణ పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, జూన్ 20 : ఎర్రుపాలెం కేజీబీవీలో నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు గురువారం ఆల్‌బెండాజోల్ టాబ్లెట్లను బనిగండ్లపాడు పీహెచ్‌సీ హెల్త్‌అసిస్టెంట్ జీ.వెంకటేశ్వరరెడ్డి, సూపర్‌వైజర్ జే.వెంకటేశ్వరరావు వేశారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కల్లూరులో మాత్రలు వేస్తున్న వైద్యాధికారి నవ్యకాంత్

విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎంపీపీ బెల్లం ఉమా

చింతకానిలో...

సాయిమందిర నిర్మాణానికి రూ. లక్ష విరాళం

విరాళం అందజేస్తున్న దాతలు

పెనుబల్లి, జూన్ 20: మండలంలో పరిధిలోని ఎడ్లబంజర గ్రామంలో సాయి సేవాశ్రమం మందిరాన్ని నిర్మిస్తున్నారు. గురువారం గ్రామానికి చెందిన తోట గోపయ్య, భాగ్యమ్మ, వారి కుమారుడు తోట వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు తోట వెంకటరామారావు, తోట కిరణ్ రూ.లక్ష రూపాయలను విరాళంగా అందించారు. గ్రామపెద్దలు ఎడ్ల సుబ్బారావు, వేణుబాబు, గోపిశెట్టి సుబ్బారావుల సమక్షంలో ఆలయ నిర్వాహకులు జల్లెల ప్రసాద్, సీతరత్నం, చైతన్యకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, జంప శ్రీను, జంప హరీష్, గోపిశెట్టి శివబాబు, జోగు శ్రీనివాసరావు, దత్త కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

కారేపల్లి, జూన్ 20: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం 33 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, ఎంపీటీసీ ఈశ్వరీనందరాజ్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఆర్ఐ నర్సింహారావు, పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్

ఖమ్మం వ్యవసాయం, జూన్ 20: ఖమ్మం కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ముజమ్మిల్ ఖాన్‌ను డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం ఐడీ వోసీలోని ఆయన చాంబర్‌లో గురువారం ఆయనను కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీఎంఎస్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతులకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్‌కు వివరించారు. డీసీఎంఎస్ మేనేజర్ సందీప్, డైరెక్టర్ కుంచారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

20ఎస్‌పీఎల్‌టౌన్01ః మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఎగ్జిట్ ఏర్పాటుపై ఫలించిన మంత్రి తుమ్మల కృషి

సత్తుపల్లిటౌన్, జూన్ 20: సత్తుపల్లి నియోజకవర్గంలో రైతులు, ప్రజల సౌకర్యార్థం రెండు చోట్ల ఎగ్జిట్ ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతానికి చెందిన పలువురు ఎన్నో సార్లు తుమ్మల నాగేశ్వరరావును కలిసి విన్నవించారు. ప్రజల కోరిక మేరకు భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థతో మంత్రి తుమ్మల పలుమార్లు చర్చలు జరిపారు. తుమ్మల విన్నపాలు పరిగణలో తీసుకొని అధికారులు కల్లూరు మండలంలో లింగాల వద్ద, విజయవాడ– సత్తుపల్లి రహదారి మధ్యలో వేంసూరు వద్ద ఎగ్జిట్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. దీంతో ఈ ప్రాంతానికి చెందిన పలువురు మంత్రి తుమ్మలకు కృతజ్ఞలు తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలి

వైరాటౌన్, జూన్ 20: రాష్ట్రంలో పోడు సాగు చేసుకొని జీవిస్తున్న గిరిజనులకు పట్టా పాస్ పుస్తకాలు అందజేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్ డిమాండ్ చేశారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్రస్థాయి గిరిజన రాజకీయ సామాజిక శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రారంభ సభలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, భూక్యా వీరభద్రం, రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడారు. గిరిజనులకు సంక్షేమ పథకాలు అందించి వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

వైరాటౌన్, జూన్ 20: మండలంలో రూ.4 కోట్లతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై గురువారం వైరా ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక చేపట్టారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష, సామాజిక తనిఖీ ఆడిట్ అధికారులు హాజరయ్యారు. డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ శిరీష గ్రామాల వారీగా జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, సోషల్ ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

సాగర్ కాలువకు పాత కాలువను అనుసంధానం చేయాలి

కూసుమంచి(నేలకొండపల్లి), జూన్ 20 : పాలేరు నుంచి జిల్లాకు నీరు అందించే ఎడమకాలువ రెండవ జోన్‌కు పాలేరు చానల్ కాలువను అనుసంధానం చేయాలని నేలకొండపల్లి రైతులు పొంగులేటి ప్రసాదరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. పాత కాలువ కింద నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన సుమారు 20 వేల ఎకరాల పైన సాగు అవుతందని దీని కింద సగం చెరుకు, సగం వరి విడతల వారీగా రైతులు పంటలు వేసుకుంటారని రైతులకు ఇబ్బంది లేకుండా పెద్ద కాలువకు పాత కాలువను కలపాలని కోరారు. కార్యక్రమంలో డీఈ మన్మధరావు, నాయకులు వి.సీతారాములు, భద్రయ్య, వజ్జా శ్రీనివాసరావు, మామిడి వెంకన్న, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పిల్లలను పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదే

ఎర్రుపాలెం, జూన్ 20 : పిల్లలు పాఠశాలకు హాజరయ్యేటట్లు చూసే బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా ప్లానింగ్ అధికారి సీహెచ్.రామకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వందశాతం విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా ఫోన్ ద్వారా లేదా స్వయంగా ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. కేజీబీవీలో జరుగుతున్న టాయిలెట్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థినులకు అసౌకర్యం కలగకుండా చేయాలని కాంట్రాక్టర్ రత్నాకర్‌ను ఆదేశించారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయులు జీ.వీ.ఎన్.రాజు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వితరణ

వైరాటౌన్, జూన్ 20: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో లయన్ గంగవరపు కిషన్‌రాయ్ పుట్టిన రోజు సందర్భంగా వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు మణికి కుట్టుమిషన్ అందజేశారు. జీఎంటీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, ఆర్‌సీ లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, అక్షర శిరి, చిన్న శ్రీను పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో యోగా దినోత్సవాన్ని జరపాలి: డీఎంహెచ్‌వో

ఖమ్మం సిటీ, జూన్ 20: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో యోగా డేను నిర్వహించాలని డీఎంహెచ్‌వో మాలతి గురువారం ఒక ప్రకటనలో సూచించారు. యోగా కారణంగా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. యోగా డే ప్రారంభమైన వెంటనే సంబంధిత ఫొటోలను ఏఎంఎం పోర్టల్, సోషల్ మీడియా ఖాతాలు ie@MoHFW-INDIA, @MoHFW-Telangana, @KhammamDMHO ట్విట్టర్‌లో పోస్ట్ చేయాలని ఆదేశించారు.

మద్యం మత్తులో బ్లూకోల్ట్ కానిస్టేబుల్‌పై దాడి

మామిళ్లగూడెం, జూన్ 20: మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి బ్లూకోల్ట్ కానిస్టేబుల్‌పై దాడి చేసినఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు గురువారం వెల్లడించిన కథనం ప్రకారం.. కూసుమంచి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తన స్నేహితులతో కలిసి ఖమ్మం కాల్వొడ్డు ప్రాంతంలో ఉన్న ఓ మద్యం దుకాణానికి వచ్చాడు. వారు వచ్చిన ఆటోను కొంతదూరంలో పార్క్ చేసి ఆ దుకాణంలోకి వెళ్లి మద్యం తాగి తిరిగి ఆటో దగ్గరకు వచ్చారు. అక్కడ వారి డాక్యుమెంట్లు కన్పించలేదు. అయితే ఈ మద్యం దుకాణానికి రావడం వల్లనే తమ డాక్యుమెంట్లు పోయాయంటూ దుకాణదారులతో ఆ వ్యక్తి గొడవకు దిగాడు. వారిపై పాల్పడ్డాడు. దీంతో షాపు నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించడంతో ముందుగా పెట్రో కార్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మద్యం తాగి ఉన్న ఆ వ్యక్తి.. పోలీసుల పట్ల కూడా దురుసుగా ప్రవర్తించాడు. ఈలోపు బ్లూకోల్ట్ కానిస్టేబుల్ ప్రసాద్ కూడా ఘటనా స్థలానికి చేరుకొని మద్యం తాగి ఘర్షణ పడుతున్న వ్యక్తిని, అతడి స్నేహితులకు సముదాయించే ప్రయత్నం చేశాడు. దీంతో ఆ వ్యక్తి వెంటనే బ్లూకోల్ట్ కానిస్టేబుల్‌ను కిందపడేసి కొట్టాడు. వెంటనే పోలీసు సిబ్బంది స్పందించి ఆ వ్యక్తిని, అతడి స్నేహితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు కాలేదు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతన విద్యాబోధన

పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి

ఐసీడీఎస్ రూరల్ సీడీపీవో చావా కమలప్రియ

ఖమ్మం రూరల్, జూన్ 20 : మారుతున్న పరిస్థితులకు అనుగూణంగా, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు నూతన విద్యా విద్యా బోధనకు శ్రీకారం చుట్టామని రూరల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి చావా కమలప్రియ తెలిపారు. గురువారం మండలంలోని కోదాడ క్రాస్‌రోడ్డులో గల యూత్ ట్రైనింగ్ సెంటర్లో అంగన్‌వాడీ టీచర్లకు నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యపై మాస్టర్ ట్రైనీ షకీరా, హిమబిందు, బ్లాక్ కోఆర్డినేటర్ షామిలీ నూతన విద్యా విధానబోదన పద్ధతిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీడీపీఓ తొలుత టీచర్లను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం మిగిలిన పర్యవేక్షకులకు వారు శిక్షణ ఇచ్చారు. చిన్నారులకు బాల్యం నుంచే మంచి శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో నైపుణ్యాలను నేర్పించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ సేవలను పిల్లల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ ఉషారాణి, పర్యవేక్షకులు సంద్యారాణి, అరుణ, జ్యోతి, సువర్చల, సావిత్రి, రాజకుమారి, లక్ష్మి, అమ్మాన్‌రాజా, విజయలక్ష్మి, గీత పాల్గొన్నారు.

టీచర్లకు దిశా నిర్దేశం చేస్తున్న సీడీపీవో కమలప్రియ

'నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి'

కమాన్‌బజార్, జూన్ 20: నీట్ పరీక్ష పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో గురువారం నిర్వహించిన ప్రదర్శనలో ఆయన మాట్లాడా రు. ఆ పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, కొండబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన నలుగురు యువకుల అరెస్టు

మామిళ్లగూడెం, జూన్ 9: చోరీకి పాల్పడిన నలుగురు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం వన్‌టౌన్ పోలీసులు గురువారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం రాంపురంతండాకు చెందిన వాంకుడోత్ కిశోర్ తన కూతురు ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం రాత్రి ఖమ్మం వచ్చాడు. ఆసుపత్రిలో భార్య ఉండడంతో పాత బస్టాండ్‌లో నిద్రించేందుకు వెళ్లాడు. అక్కడ నగరానికి చెందిన హరీశ్, హుస్సేన్, రెహమాన్, నవాబ్ అనే యువకులు వచ్చి కిశోర్‌ను బెదిరించి సెల్‌ఫోన్, రూ.పదివేల నగదు తీసుకుని వెళ్లిపోయారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. దీంతో వన్‌టౌన్ పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ధ్యాన శిక్షణ తరగతులు

రఘునాథపాలెం, జూన్ 20: అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఐటీఐ కళాశాల విద్యార్థులకు గురువారం ధ్యాన శిక్షణ తరగతులను నిర్వహించారు. ఆధ్మాత్మిక విశ్వగురువు వైజ్ఞానిక రుషి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ తరగతులకు 100 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రాణాయామం, ధ్యానంలో శిక్షణ పొందారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, యోగా ఇన్‌స్ట్రక్టర్ స్రవంతి, ఇతర బాధ్యులు రఘువరన్, రవికుమార్, డాక్టర్ రామారావు, ప్రసాద్, రవీంద్రబాబు పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

చింతకాని, జూన్ 20 : మండలంలోని పలు పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి డిప్యుటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం శంకుస్థాపన చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ డిప్యుటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన నాగులవంచలోని రామాలయంలో పూజలు నిర్వహించారు. నాగులవంచ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలంపల్లి గ్రామానికి రూ.5.50కోట్లు విలువైన పీఆర్ రోడ్డు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. సీతంపేటలో గజగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి నూతనంగా నిర్మించిన ఆర్చ్‌ను ప్రారంభించారు. అనంతరం తిమ్మినేనిపాలెం నుంచి చిన్నమండవ గ్రామానికి రూ.9కోట్ల విలువైన పీఆర్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ ముజమిల్ ఖాన్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, గిర్దావర్ ఉష, పలుశాఖల అధికారులు, నాయకులు కొండపల్లి శేఖర్‌రెడ్డి, కిలారు మనోహర్‌బాబు, కాండ్ర పిచ్చయ్య, కన్నెబోయిన గోపీ పాల్గొన్నారు.

రహదారికి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహాసభల్లో పది తీర్మానాల ఆమోదం

ఖమ్మం, జూన్ 20: మీడియా కమిషన్‌ను ఏర్పాటుచేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) బాధ్యులు ప్రతిపాదించారు. వర్కింగ్ జర్నలిస్టుల యాక్ట్‌ను, వేజ్ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర తృతీయ మహాసభల్లో గురువారం రెండో రోజు పలువురు సభ్యులు పలు అంశాలను ప్రతిపాదించారు. మొత్తం పది తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ తీర్మానాల్లో ప్రధానంగా జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం, వృత్తికమిటీల పునరుద్ధరణ, జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు, గ్రామీణ విలేకరులకు వేతనాలు, ఉర్దూ పత్రికలకు ప్రోత్సాహం, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, చిన్న పత్రికలను ఆదుకోవడం, జర్నలిస్టుల అవార్డుల పునరుద్ధరణ వంటివి ఉన్నాయి.

మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన కలెక్టర్

ఖమ్మంలో ఉన్న మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస రెడ్డిని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించారు.

పది రోజుల్లో ఇళ్లస్థలాల సమస్యకు పరిష్కారం

రాష్ట్ర ప్రభుత్వ జీవో నంబర్ 147 ప్రకారం కేటాయించిన భూమిని పది రోజుల్లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి అప్పగిస్తామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు హౌసింగ్ సొసైటీ బాధ్యులు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు వెళ్లి కలెక్టర్‌ను కలిసి చర్చించారు.

కలెక్టర్‌కు మెమెంటో అందజేస్తున్న జర్నలిస్టులు

ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించండి

ఖమ్మంలో ఎంట్రీ, ఎగ్జిట్, సర్వీస్ రోడ్లకు ఆల్టర్నేట్లు చూడండి

గ్రీన్‌ఫీల్డ్ రహదారి అధికారుల సమీక్షలో మంత్రి తుమ్మల

ఖమ్మం, జూన్ 20: ఖమ్మం – దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిపై ఖమ్మం నగరంలోకి ఎంట్రీ, ఎగ్జిట్, సర్వీస్ రోడ్లకు మూడు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. ఆల్టరేట్ రూట్లను అన్వేషించాలని ఆదేశించారు. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పనుల పురోగతిపై జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారుల నిర్మాణంలో పలు ప్రాంతాల్లో ఎంట్రీలు, ఎగ్జిట్ల పాయింట్ల విషయంలో తన కృషి నెరవేరిందని అన్నారు. ఈ సందర్భంగా కల్లూరు – మధిర రోడ్డు, సత్తుపల్లి – వేంసూరు రోడ్డు వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల అంశాన్ని మంత్రి తుమ్మల ప్రతిపాదించగా.. ప్రాజెక్టు డైరెక్టర్ అనుమతించారు. ధంసలాపురం – బోనకల్లు రోడ్డు దగ్గర ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, సర్వీస్ రోడ్ల విషయం గురించి కూడా మంత్రి ప్రశ్నించారు. సైట్ పరిస్థితుల మేరకు సర్వే చేసి నివేదిక అందజేస్తామని అధికారులు సమాధానమిచ్చారు. ఖమ్మం మీదుగా నిర్మించే అమరావతి – నాగ్‌పూర్ కారిడార్ రహదారి, ఖమ్మం – దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే కొదుమూరు జంక్షన్ వద్ద కలుస్తాయని అన్నారు. అయితే, కొదుమూర